క్లుప్తంగా

జైళ్లలో కుల వివక్షను అరికట్టాలి

భువనగిరి క్రైమ్ : జైళ్లలో కుల వివక్షను అరికట్టాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 3న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అమలులో భాగంగా జైళ్లలో కుల వివక్షను అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కదూగు సోమయ్య, పాల్వంచ జగతయ్య, తడక మోహన్, సీసా శ్రీనివాస్, బొల్లెపల్లి కుమార్, చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు విషన్, ఎండీ నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలలను తెరవాలి

భువనగిరిటౌన్ : ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలలను వెంటనే తెరవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండీ. మసుద్, నాయకులు ఉగ్గి ప్రసాద్, తోటకూరి పరమేష్, జమ్ముల కుమార్, ఎండీ. అజార్, ఉపేందర్, అజయ్, హరికృష్ణ, సాయి, రోహిత్, సిద్దులు, తేజ, దినేష్, మహేష్ పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

మోటకొండూర్: ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారుర. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, బోళ్ల శ్రీనివాస్, ముస్కు పెంటారెడ్డి, మంచాల రాధమ్మ, పల్లె వెంకన్న పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మించాలని వినతి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని మోడల్ స్కూల్ నుంచి ఆర్డీఓ కార్యాలయం మీదుగా హైవే రోడ్డు వరకు సీసీరోడ్డు నిర్మించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు తీగుళ్ల శ్రీనివాస్, దాసరి ప్రకాష్, జోగు విక్రం, చింతల మణికంఠ, రాము, మణి, తదితరులు పాల్గొన్నారు.


పెండింగ్ డీఏలు విడుదల చేయాలి



నూతన ఉపాధ్యాయులకు సభ్యత్వం అందజేస్తున్న టీపీయూఎస్ నాయకులు

రాజాపేట : ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏలు వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘం టీపీయూఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్, లక్కిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను కలిసి కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం టీపీయూఎస్ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గిరిప్రసాద్, మండల బాధ్యులు జానయ్య, పున్నె సత్యానందం, రాజు, తమ్మలి శ్రీహరి, కట్కం లక్ష్మణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ సందగళ్ల విజయసతీష్, ప్రతినిధులు చింతకింది అంజయ్య, బొబ్బిళ్ల మురళి, ఊడుగు శ్రీనివాస్, ఎంఎస్‌గౌడ్, ఊడుగు మల్లేష్, ఉష్కాగుల రమేష్, వెంకటేష్, మల్లేష్, బాబు, శ్రీనివాస్, ఇస్తారి, బొంగు రమేష్, వర్కాల రవి, సైదులు పాల్గొన్నారు.

సాగు జలాలు అందిస్తే పాలాభిషేకం చేస్తాం

రాజాపేట : రాజాపేట మండలానికి సాగు జలాలు అందిస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ అన్నారు. గురువారం మండల కేంద్రలో బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన సొంత నిధులతో మూడు నెలల్లో సాగు జలాలు అందిస్తామన్న విషయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. సమావేశంలో చింతలపురి వెంకట్ రాంరెడ్డి, సందిల భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్‌రెడ్డి, జశ్వంత్, బూర్గు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎంపీఓ సలీం, తహసీల్దార్ దేశ్యా నాయక్, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారావు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కోమటిరెడ్డి నర్సింహా రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండీ.బాబాషరీఫ్, బండమీది మల్లేష్, కొయ్యడ సైదులుగౌడ్, నాయకులు సుర్వి నర్సింహ్మగౌడ్, కాంశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్, ఆర్ఐ కె.శోభ, సిబ్బంది శ్రవంతి, శైలజ, పద్మ, ఉమామహేశ్వర్, నాగరాజు రాములమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగవేణి, మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో గురువారం మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ నీలిమ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, దేవేందర్, జూనియర్ అసిస్టెంట్లు నాగార్జున, కృష్ణ, వెంకటేష్, మాధవి, ఉమ, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : వాల్మీకి మహర్షి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, అధికారులు



యాదగిరిగుట్ట రూరల్: వాల్మీకి మహర్షి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ



చౌటుప్పల్ : మున్సిపల్ కార్యాలయంలో..



మోత్కూరులో..

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విద్యాకర్, భూపని గణేష్, గుజ్జుల మునయ్య, మండల సత్తయ్య, కిష్టం బాలయ్య, బోయిని వెంకటేశం, సుధాకర్, దుర్గయ్య, గోపాల్, భూపాల్, శంకరయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతిన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీడీఓ రాజా త్రి విక్రమ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి, ఎంపీఓ శ్రీ మాలిని, ఏపీఓ శ్రీ లక్ష్మి పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, కమిషనర్ సి.శ్రీకాంత్, కౌన్సిలర్లు వనం స్వామి, కోఆప్షన్ సభ్యురాలు పోలినేని ఆనందమ్మ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల పరిషత్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఎంపీడీఓ రాములునాయక్ నివాళులర్పించారు. ఈ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ఎంపీడీఓ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్ర పటానికి ఎంపీడీఓ పి.శంకరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్ : గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గౌడ కులస్తులకు సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో 400 మంది గౌడన్నలకు సేఫ్టీ కిట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి గీత కార్మికుడికి గుర్తింపు కార్డుతో పాటు 50 ఏళ్ల దాటిన గీత కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పింస్తుందన్నారు. ప్రభుత్వ భూముల్లో ఈత, తాటి చెట్లను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, ఎక్సైజ్ సీఐ దీపిక, మార్కెట్ చైర్మన్ చైతన్య, టీపీసీసీ జనగాం ఉపేందర్‌రెడ్డి, నీలం పద్మ, ఎగ్గిడి శ్రీశైలం, పాము అనిత, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనీల్, లోకేష్, తుంగ కుమార్, అశోక్, సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొంటుంది

యాదగిరిగుట్ట రూరల్: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొంటుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని కాచారం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమ శాతం లేకుండా రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్‌ను అదనంగా అందజేస్తుందన్నారు. అన్నదాతలు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చైతన్యరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎడ్ల సుగుణ, తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ప్రభుత్వాల అలసత్వంతోనే మహిళలపై దాడులు

చౌటుప్పల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వం కారణంగానే మహిళలపై దాడులు జరుగుతున్నాయని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారి రామేశ్వరి, కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. పట్టణ కేంద్రంలో గురువారం జరిగిన ఐద్వా మండల ద్వితీయ మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. నిత్యం ఎక్కడో ఓ చోటు అఘాయిత్యాలు జరుగుతున్న ప్రభుత్వాలు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రానున్న రోజుల్లో మహిళలను మరింత చైతన్యం చేసి ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో దొడ్ల అండాలు, చింతకింది శారద, రేష్మ, అర్షియా, హేమలత, భారతమ్మ, భాగ్యలక్ష్మి, రజిత, లలిత పాల్గొన్నారు.

పంట రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

మోత్కూరు : మోత్కూరు రైతు సేవా సహకార సంఘంలో పంట రుణాల కోసం ఈ నెల 25వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆ సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు కోరారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సంఘం ఆవరణలో నిర్మించిన వాణిజ్య, దుకాణ సముదాయంలో కిరాయి కావాల్సిన వారు రెండు సంవత్సరాల వరకు రూ.30 వేల అడ్వాన్స్, నెలకు రూ.6 వేల కిరాయి చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మోత్కూరు, పొడిచేడు, దత్తప్పగూడెం, అనాజిపురం, ఆత్మకూరు(ఎం) మండలంలోని ఖప్రాయపల్లి, రహీంఖాన్‌పేట గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

మత్స్యకారుల అభివృద్ధే ధ్యేయం

వలిగొండ : మత్స్యకారుల అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అక్కా చెల్లెళ్ల చెరువులో గురువారం ప్రభుత్వం అందజేసిన చేప పిల్లలను వదిలారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వం నాసిరకం చేప పిల్లలను పంపిణీ చేయడంతో దిగుబడి తక్కువగా వచ్చేదన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం మేలు రకం చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. మూసీ ప్రక్షాళనకు పార్టీలకతీతంగా ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ రాజారాం, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అంజనీదేవి, వాకిటి అనంత రెడ్డి, కుంభం విద్యా సాగర్ రెడ్డి, పాశం సత్తి రెడ్డి, బడుగు సత్యనారాయణ, నూతి రమేష్, జనార్ధన్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, బాతరాజు బాల నర్సింహా, తుమ్మల యుగేందర్ రెడ్డి, శ్రీనివాస్, కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, గరిసె రవి, కంకల కిష్టయ్య, పల్లెర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం బీబీనగర్ చెరువులో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన చేప పిల్లలను ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుసాయికుమార్ కలిసి వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నాసిరకం చేప పిల్లలు పంపిణీ చేయడంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. చెరువుల్లోని నీరు కలుషితం కాకుండా సీఎం రేవంత్‌రెడ్డి మూసీ నది ప్రక్షాళనను చిత్తశుద్ధితో చేయిస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో గోళి పింగళ్‌రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, రామాంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మల్లగారి శ్రీనివాస్, గోళి నరేందర్ రెడ్డి, బస్వయ్య, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.



బీబీనగర్ చెరువులో చేప పిల్లలు వదుతున్న ఎమ్మెల్యే , ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్

సిమెంట్ పరిశ్రమకు అనుమతి ఇవ్వొద్దు

భువనగిరిటౌన్ : రామన్నపేట మండలంలో సిమెంట్ పరిశ్రమను ఏర్పాటుకు అనుమతులు ఇవ్వొద్దని కోరుతూ సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమ నుంచి వెలువడే దుమ్ము, ధూళి రసాయన పదార్థాలతో ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. పత్తి, వరి, వాణిజ్య పంటలకు నష్టం చేకూర్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతిని నిరాకరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, మంగ నరసింహులు, బాలరాజు, మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గద్దం వెంకటేష్, భాగ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వొద్దని పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కో కన్వీనర్ ఎండీ రెహాన్ డిమాండ్ చేశారు. పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ రామన్నపేట మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ జమీరొద్దీన్, ఎండీ అక్రం, మీర్జా బషీర్‌బేగ్, ఫజల్ బేగ్, ఎండీ నాజర్, ఎంఎ వాహెద్, మన్సూర్‌అలీ, మహబూబ్‌అలీ, ఎస్‌కే చాంద్, అన్వర్, ఫెరోజ్, తాహెర్, ఇనాయత్, మజీద్, అంజద్, ఆరిఫ్, అబ్దుల్‌మాలిక్, నాషిర్, కరీం, అజర్, మన్నన్, సోహెల్, రిజ్వాన్, బాసిత్, రహమాన్, జానీ పాల్గొన్నారు.



భువనగిరి టౌన్: కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో..

రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వొద్దని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్ కోరారు. గురువారం రామన్నపేట తహసీల్దార్ కార్యాలయం సూపరింటెండెంట్ గాలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బందెల అశోక్, జినుక గోవర్ధన్, మల్లేష్, నరేందర్, రవి, నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన కంటైనర్

- మహిళకు గాయాలు

చౌటుప్పల్ రూరల్: కారును వెనుక నుంచి కంటైనర్ ఢీకొట్టడంతో కారులోని మహిళకు గాయాలయ్యాయి. ఈ ఘటన చౌటుప్పల్ మండలం కైతపురం గ్రామ స్టేజీ వద్ద గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ మండలం తుప్రాన్‌పేట నుంచి దేవలమ్మ నాగారం వెళ్తున్న కారును కైతపురం గ్రామ స్టేజీ వద్ద విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వెనుక నుంచి వచ్చిన కంటైనర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ప్రవళికకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆమెను చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించారు. కంటైనర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణమాల్ సూరా తెలిపారు.

స్కూటీని ఢీకొట్టిన బొలేరో వాహనం

- ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు

వలిగొండ: స్కూటీని బొలేరో వాహనం ఢీకొట్టడంతో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ వలిగొండ మండల కేంద్రంలో గురువారం జరిగింది. వలిగొండకు చెందిన అజీముద్దీన్, అతడి చెల్లెలు నజీముద్దీన్ లోతుకుంటలోని మోడల్ స్కూల్‌లో చదువుతున్నారు. గురువారం స్కూల్ అయిపోయిన తర్వాత స్కూటీపై వారిద్దరు ఇంటికి వెళ్తుండగా.. వలిగొండ మండల కేంద్రంలోని తొర్రూర్ క్రాస్ రోడ్డు సమీపంలో ఎదురుగా వస్తున్న బొలేరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అజీముద్దీన్కు చెయ్యి, అతడి చెల్లెలు నజీముద్దీన్ కాలు విరిగాయి. వారిని స్థానికులు 108 వాహనంలో భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

అడ్డగూడూరు : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మిర్యాల దామోదర్ డిమాండ్ చేశారు. గురువారం అడ్డగూడూరు పాఠశాలలో యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలల హెచ్ఎం పోస్టులు రూ.10 వేలకు పెంచి బీఈడీ అర్హత కలిగిన ఎస్‌జీటీలకు కూడా పదోన్నతులకు అవకాశం కల్పించాలన్నారు.ప్రీ ప్రైమరీ తరగతులను ప్రాథమిక పాఠశాలలోనే ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మెతుకు సైదులు, జిల్లా కార్యదర్శులు కె.శ్రీనివాస్, మండల బాధ్యులు జి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సభ్యత్వం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

భూదాన్‌పోచంపల్లి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి ధనుంజయ్య అన్నారు. గురువారం మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో బీజేపీ సభ్యత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజుయాదవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజేంధర్‌రెడ్డి, నాయకులు కృష్ణ, చొక్కారెడ్డి, బస్వయ్య, అంజయ్య, దేవేందర్ గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వం అందజేస్తున్న బీజేపీ నాయకులు

విద్యార్థిని కొట్టిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

భువనగిరిటౌన్: పట్టణంలోని సిద్దార్థ ఐటీఐ కళాశాలలో డీజిల్ మెకానిక్ మొదటి సంవత్సరం చదువుతున్న పాన్నెబోయిన శివకుమార్‌ను విచక్షణారహితంగా కొట్టిన ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా నాయకుడు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం కళాశాలలో శివకుమార్‌ను ఆయన పరామర్శించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ అసభ్య పదజాలంతో విద్యార్థులను తిడుతూ మానసికంగా వేధిస్తున్నాడని ఆరోపించారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉన్నా, వార్షిక పరీక్షలు రాయడానికి, పాసైన తర్వాత సర్టిఫికెట్లు తీసుకోవడానికి కూడా విద్యార్థుల నుంచి ప్రిన్సిపాల్ డబ్బులు వసూలు చేస్తున్నాడని విమర్శించారు. మూడు నెలల క్రితం కళాశాలలో చేరిన శివకుమార్ పదో తరగతి మెమో తేలేదనే కోపంతో ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి అతడిని కొట్టాడని అన్నారు. శివకుమార్ వారం రోజులుగా కామెర్లతో బాధపడుతున్నా ప్రిన్సిపాల్ కనికరించలేదని పేర్కొన్నారు.

వసతి గృహాల తనిఖీ



వసతి గృహాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని బీసీ బాలుర, బీసీ బాలికల, ఎస్సీ బాలికల వసతి గృహాలను గురువారం తహసిల్దార్ డి.రాంప్రసాద్, ఎంఈఓ టి.గోపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత తనిఖీ చేశారు. వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్యను, అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధులకు గైర్హాజరైన అధికారులు, సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. పూర్తి నివేదికను కలెక్టర్‌కు పంపిచనున్నట్లు తెలిపారు.

పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతి


గుండాల : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ పాఠశాల విద్యార్థులు గురువారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. వర్షం కురిసినప్పుడు నీరు నిలిచి ఉన్నప్పుడు ఆటలు ఆడుకోలేక పోతున్నామన్నారు. ఏమాత్రం వర్షం కురిసిన పాఠశాల ఆవరణలో, కోర్టులో నీళ్లు నిలిచి చిత్తడిగా ఉండడంతో హాస్టల్‌లోకి వెళ్లలేక పోతున్నామన్నారు. పాఠశాలలో ఆర్‌వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు.

ధాన్యం రాశుల పరిశీలన

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కూరెళ్ల గ్రామంలో అకాల వర్షాలతో తడిసిన ధాన్యం రాశులను గురువారం సీపీఎం నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ ఎలాంటి షరతులు విధించకుండా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాషబోయిన బుగ్గయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీల వేతనాలు చెల్లించాలి

భూదాన్‌పోచంపల్లి: పెండింగ్‌లో ఉన్న ఆర్పీల వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మంచాల మధు అన్నారు. గురువారం నిర్వహించిన రిసోర్స్ పర్సన్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఆర్పీలకు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీల సంఘం అధ్యక్షురాలు రామసాని వసంత, పద్మ, అనురాధ, పద్మజ, చంద్రిక, సుజాత, చంద్రకళ, సురేఖ, సుజాత, సంతోష, రమ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఆర్పీలు

సంక్షిప్త సమాచారం

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని శ్రీఅచల పరిపూర్ణ సత్సంగ ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలి అధ్యక్షుడు చక్రాల నరసింహ , దోర్నా నరసింహ, వనం మల్లేశం, కొంగరి బాలనర్సింహ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయ గిరి ప్రదక్షిణ

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో గురువారం గిరి ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం వేంకటేశ్వరస్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గడ్డమీది చంద్రయ్య గౌడ్, సామల శ్రీరాములు, పెద్దగాని శ్రీనివాస్, భువనగిరి అంజనేయులు, బిక్షపతి, సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటేశ్, శిఖర్ తదతరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

అడ్డగూడూరు : అడ్డగూడూరు మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి భర్త దుర్గయ్య మాతృమూర్తి బాలెంల ఐలమ్మ ఇటీవల మృతి చెందింది. గురువారం ఆ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సందర్శించి పరామర్శించారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని చిర్రగూడూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీరాముల కనకయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి ఆలయ ఈవోకు వినతి

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కొండకు దిగువన ఉన్న పాదాల వద్ద జంతు వధ అరికట్టాలని కోరుతూ సామాజిక కార్యకర్త బండి అనిల్ ఆధ్వర్యంలో గురువారం ఆలయ ఈవో భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొళికార్ జవహర్, దూసరి ప్రవీణ్, అంబేద్కర్, ప్రశాంత్, నరేష్, వినోద్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

ఆలేరురూరల్ : ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సీపీఐ(ఎంఎల్) ఎన్‌డీఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కోమటిరెడ్డి అనంత్‌రెడ్డి అన్నారు. గురువారం పార్టీ ప్రథమ ఆవిర్భావ సభను ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక అర్య వైశ్య భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవి, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఆంజనేయులు, నాయకులు జన్నే మల్లేషం, బాల మల్లేషం, చంద్రయ్య, వరలక్ష్మి, పి.లక్ష్మి, నరసయ్య, సత్తిరెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

ఆలేరురూరల్ : అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలని సీపీఎం పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఐదవశాఖ మహాసభ నిర్వహించారు. కార్యక్రమంలో బి.గణేష్, ఘనగాని మల్లేషం, కొరుటూరి ఉపేందర్, రాజు, ఎండీ అమీర్ బాలరాజు, మాదవి, నవీన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

మోత్కూరు : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అన్నారు. గురువారం మోత్కూరు మున్సిపల్ కార్యాలయం వద్ద మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పురుగుల వెంకన్న, లక్ష్మీనర్సింహ్మారెడ్డి, దబ్బెటి రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె

రాజాపేట: మండల కేంద్రానికి మెరుగు శ్రీనివాస్ అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు మాధురి, వందన ఉన్నారు. శ్రీనివాస్‌కు కుమారులు ఎవరూ లేకపోవడంతో పెద్ద కుమార్తె మాధురి తండ్రికి తల కొరివి పెట్టింది.

ట్రాక్టర్ బ్యాటరీ చోరీ

వలిగొండ: మండలంలోని ముద్దాపురంలో ట్రాక్టర్ బ్యాటరీని గురువారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముద్దాపురం గ్రామానికి చెందిన సోలిపురం నర్సిరెడ్డి, సూదిరెడ్డి నర్సిరెడ్డికి చెందిన ట్రాక్టర్‌ను ఇంటి ముందు పార్కింగ్ చేశారు. గురువారం తెల్లవారుజామున ట్రాక్టర్లో బ్యాటరీ లేదని గుర్తించారు. బ్యాటరీ కనిపించకపోవడంతో చోరీకి గురైనట్లుగా భావించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

మోత్కూరు : మండలంలోని అనాజీపురం గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అపరిత వ్యక్తుల నుంచే మెసేజ్ లింక్‌లను ఓపెన్ చేయొద్దన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు తదితరులు ఉన్నారు.